



యనమల, జ్యోతులను కలిసిన తోట నవీన్



సహపంక్తి భోజనాలు చేస్తున్న భక్తులు

తలుపులమ్మ లోవలో
భక్తుల కోలాహలం

తుని రూరల్, మార్చి10: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారి దర్శనార్థం తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులు ప్రత్యేక క్యూలైన్‌లో బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఏర్పాటు చేసిన ఆరుబయట వంట షెడ్‌లతో పాటు ఆలయ వసతి గదుల్లో వంటావార్పు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో ప్రత్యేకఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

కుక్కుటేశునికి
త్రిశూల స్నానం

పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రంలో వేంచేసి ఉన్న రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వరసామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్లకు త్రిశూల స్నానం నిర్వహించారు.

- పిఠాపురం

సామర్లకోటలో భీమేశ్వరునికి
త్రిశూల స్నానం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు

పేదలకు నెలకు రూ.5 వేలు

- కాంగ్రెస్ మేనిఫెస్టోలో సంక్షేమానికి ప్రాధాన్యం
- జిల్లా అధ్యక్షుడు చిలుకోటి

కాకినాడ సిటీ, మార్చి 10 : కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ఇందిరమ్మ అభయ్ పథకం ద్వారా తెల్లరేషన్‌కార్డు కలిగిన వారికి నెలకు రూ. 5 వేలు సాయం అందనుందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కాకినాడ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ గాలి వీస్తోందని, కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి 26 జిల్లాల అధ్యక్షులు, నగర అధ్యక్షులతో సమావేశం నిర్వహించారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసేందుకు చాలా మంది ఆశావహులు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అయితే పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి మాత్రమే అధిష్ఠానం టికెట్ ఇవ్వనుందని తెలిపారు. ఈ సమావేశంలో సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ప్రసాదవర్మ, డీసీసీ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి వాసు, డీసీసీ ఉపాధ్యక్షుడు పబ్బిసీడి కృష్ణ, పీసీసీ సభ్యుడు పోలిశెట్టి శ్రీనివాస్, రూరల్ మండల బ్లాక్ ప్రెసిడెంట్ తంగ్రెంకి రమణమూర్తి, మాజీ కార్పొరేటర్ కంభం రాజబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు జవ్వాద్ ఆలీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించిన తర్వాతే
గ్రామంలోకి రావాలి

ఎంపీ వంగా గీతను అడ్డుకున్న దళిత హక్కుల నేత సాకా రామకృష్ణ



ఎంపీ గీతను నిలదీస్తున్న రామకృష్ణ

కొత్తపల్లి, మార్చి 10: గ్రామంలో అనేక సమస్యలు ఉన్నా అధికారులు సొంత పనులు చేసుకోవడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం మానేశారని, సమస్యలు పరిష్కరించిన తర్వాతే గ్రామంలో పర్యటించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సాకా రామకృష్ణ ఆదివారం ఎంపీ వంగా గీతను అడ్డుకున్నారు. కొత్తపల్లి మండలం కొమరగిరి శివారు ఆనందపురంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాకినాడ ఎంపీ, పిఠాపురం వైసీపీ ఇన్‌చార్జి వంగా గీత విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోకి వచ్చిన ఎంపీని రామకృష్ణ అడ్డుకున్నారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని రామకృష్ణ అన్నారు. శ్మశాన వాటిక అభివృద్ధి, విద్యుత్, రోడ్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను ఎంపీకి వివరించారు. గ్రామస్థుల సమస్యల పరిష్కారంలో భాగంగా రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఎంపీ గీత హామీ ఇవ్వడంతో కార్యక్రమం కొనసాగించారు.

నేడు జిల్లా స్థాయి స్పందన

కాకినాడ సిటీ, మార్చి 10 : జగనన్నకు చెబుదాం- జిల్లా స్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకార కార్యక్రమం ఈ నెల 11వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి కాకినాడ కలెక్టరేట్ స్పందన హాల్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు, జిల్లా అధికారులు గమనించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

కార్పొరేషన్(కాకినాడ),మార్చి10: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. నగర ప్రజలు సమస్యలు, ఇబ్బందులను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబరు 0884 2357800కు కాల్ చేసి తెలియజేయవచ్చన్నారు. అలాగే 10.30 నుంచి స్పందన కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా సమస్యలు తెలియజేయవచ్చన్నారు.





పూత బాలేదు..

- మామిడి రైతులకు పూత దిగులు
- పది చెట్లలో రెండు చెట్లకు మాత్రమే పూత
- అనుకూలించని వాతావరణం
- ఈ ఏడాది దిగుబడి అనుమానమే
- ఏటా రూ.80 కోట్ల వ్యాపారం
- నష్టపోతామంటున్న రైతులు

ఆశాజనకంగా లేదు..

సామర్లకోట, మార్చి 10: జిల్లాలో ఈ ఏడాది మామిడి పూత ఆశాజనకంగా లేదు. పూత అంతంత మాత్రంగానే ఉండడంతో మామిడి తోటలు సాగుచేసే రైతులు దిగుబడులపై దిగులు చెందుతున్నారు. జిల్లాలో సుమారు 15 వేల హెక్టార్లలో మామిడి సాగుచేస్తుండగా ఈ ఏడాది ముదర తోటలు మాత్రమే గాక లేత తోటల్లో సైతం పూత ఆశాజనకంగా లేకపోవడంతో ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన తమకు నష్టాలు తప్పేలా లేవని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. దీంతో మామిడి రైతులు ఈ ఏడాది దిగుబడులపై ఆశలు పెంచుకున్నారు. ఇప్పటికే కూలీలు, పురుగు మందులు పిచికారీ, ఎరువులు, దుక్కి దున్ను, బదనిక తొలగింపు, తదితర సాగు పనులపై రైతులు ఎకరాకు రూ.20 వేలు వ్యయం చేశారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో జిల్లాలో పలు మండలాల్లో మామిడి చెట్లకు పూత రావడం లేదు. వచ్చిన ప్రాంతాలలో పూత రాలిపోతుందని రైతులు వాపోతున్నారు.

రూ.80 కోట్ల మేర వ్యాపారం

జిల్లాలో పెద్దాపురం, రంగంపేట, కిర్లంపూడి, జగ్గంపేట, గోకవరం, తుని, తొండంగి, కోటనందూరు తదితర మెట్ట మండలాలకు చెందిన మామిడి తోటల నుంచి సుమారు రూ.80 కోట్ల మేర వ్యాపారం సాగుతోంది. సుమారు 52 రకాల మామిడి కాయలను ఇక్కడ సాగు చేస్తున్నారు. ఇక్కడి నుంచి జిల్లా వాసులకే గాక పొరుగు రాష్ట్రాలకు సైతం ఎగుమతులు చేయడంలో అనపర్తికి చెందిన వారు కీలకపాత్ర పోషిస్తారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో వారి స్థావరాల ద్వారా పచ్చి మామిడికాయలను సేకరించి వెదురు బుట్టలలో ప్రత్యేక రీతిలో ప్యాకింగ్ చేసి పొరుగు రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది వాతావరణంలో మార్పులు రైతులకు శాపంగా మారాయి. చాలా చోట్ల మామిడిచెట్లకు పూతే రాలేదు. వర్షాలు ఎక్కువగా కురవడం, మంచు చెట్లలోని అరకొరగా ఉన్న పూతకూడా నల్లగా మాడిపోయి రాలిపోతుందని మామిడి రైతులు వాపోతున్నారు.

దిగుబడి అనుమానమే

వానలు బాగా కురవడంతో ఈ ఏడాది మామిడి దిగుబడులు బాగా వస్తాయని ఆశించాం. వాతావరణంలో మార్పులతో ఈ సారి మామిడి దిగుబడి అనుమానమే. అరకొరగా వచ్చిన పూత మాడిపోతూ ఉంది. మళ్లీ గత కొద్ది రోజులుగా మంచు దట్టంగా కురుస్తుంది. దీంతో మామిడి పూత మాడిపోతోంది. దిగుబడులలో గణనీయమైన మార్పులు వచ్చి నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

గుణ్ణం బ్రదర్స్, ఆదర్శ రైతులు, వేట్లపాలెం



మంచు దెబ్బ

ఈ ఏడాది మామిడి పైనే ఆశలు పెట్టుకుని రైతులు వ్యాపారుల నుంచి అప్పులు తెచ్చుకున్నారు. తోటల్లో తేనె మంచుపురుగు, గూటి పురుగు, లేకుండా నివారణా చర్యలు చేపట్టారు. పూత రావడానికి మందులు పిచికారీ చేశారు. కానీ మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. దీంతో మామిడి రైతులలో ఆందోళనలు మొదలయ్యాయి. గడిచిన 15 రోజులుగా తెల్లవారుజామున కురుస్తున్న దట్టమైన మంచుతో ఉన్న కొద్దిపాటి పూత కూడా మాడిపోతోందని రైతులు వాపోతున్నారు. చాలా తోటల్లో పూత ఆలస్యంగా వస్తోందని అనుకుంటుంటే ఆ వచ్చిన పూతకూడా తమ కళ్లెదుటే మాడిపోతుండడం చూసి రైతులు ఢీలా పడుతున్నారు. తమను ఉద్యానవన శాఖాధికారులు ఆదుకోవాలని కోరుతున్నారు.

విద్యుత్ మోటార్ల వైర్ల చోరీలు

- వరుస దొంగతనాలతో రైతుల ఆందోళన
- ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన



చోరీ జరిగిన ప్రాంతాన్ని చూపిస్తున్న రైతులు

ప్రత్తిపాడు, మార్చి10: ప్రత్తిపాడు మండలంలో రైతుల పంట పొలాల్లో విద్యుత్ మోటార్‌కు చెందిన కేబుల్ వైర్ల చోరీలు జోరుగా సాగుతున్నాయి. నిర్మానుష్యంగా ఉండే పొలాల్లోని మనుషుల కదలికలు లేకపోవడాన్ని గమనించి దుండగులు మోటార్ల కేబుల్ వైర్లు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం మండలంలోని రైతుపాలెం గ్రామాల్లో పంట పొలాల్లో విద్యుత్ మోటార్ కేబుల్ వైరు చోరీ జరిగిన ప్రదేశంలో రైతులు నిరసన చేపట్టారు. నెల రోజుల వ్యవధిలో 30 విద్యుత్ మోటార్లకు చెందిన కేబుల్ వైర్లను దొంగలు అపహరించుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చోరీల వల్ల మోటార్లు పని చేయక నీటి సరఫరా నిలిచిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

విద్యుత్ వైర్ల చోరీ ముఠా అరెస్టు

జగ్గంపేట,మార్చి10: పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఉన్న రాగి తీగను దొంగిలించిన ముఠాను జగ్గంపేట పోలీసులు పట్టుకున్నారు. సీఐ లక్ష్మణరావు, ఎస్ఐ నాగార్జున చెప్పిన వివరాల ప్రకారం పోలీసులు జె.కొత్తూరు రోడ్డులో వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు యువకులు బైక్‌పై పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించి పట్టుకుని 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఏలేశ్వరానికి చెందిన డేగల శ్రీను, ఆసనాల రాముడు, డేగల రాజులను విచారించగా వారు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగను దొంగలించినట్టు నిర్ధారించారు.

నేడు వికాసలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ, మార్చి 10: కాకినాడ వికాస కార్యాలయంలో ఈ నెల 11న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారన్నారు. అదే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం కింద శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఆయా ఉద్యోగాలకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయానికి సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 77993 76333లో సంప్రదించాలని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు.



ఏలేరు జలాశయంలో
నీటి మట్టం తగ్గుదల

సాగునీటి విడుదలతో తగ్గుముఖం

ఏలేశ్వరం,మార్చి 10: ఏలేరులో జలాశయంలో నీటి మట్టం తగ్గుతోంది. సాగు అవసరాలకు నీటిని విడుదల చేస్తుండడంతో రిజర్వాయర్‌లో నీరు క్రమేణా తగ్గిపోతోంది. 86.56 మీటర్ల ఎత్తున 24.11 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే సామర్థ్యం జలాశయానికి ఉంది. అయితే ప్రాజెక్ట్‌లో ఆదివారం 73.21 మీటర్ల ఎత్తున 6.70 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి. ప్రాజెక్టు నుంచి వ్యవసాయ అవసరాలకు వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువ ద్వారా విశాఖకు 150 క్యూసెక్కుల నీరు, ఏలేశ్వరంలో తిమ్మరాజు చెరువుకు 50 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పంపాకు మరో 50 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు.

సాహిత్యం
అనంతం



మాట్లాడుతున్న భువనచంద్ర

- సినీ గేయ రచయిత భువన చంద్ర
- ముగిసిన అఖిలభారత తెలుగు సాహితీ సదస్సు
- పలువురు కవులు, రచయితలకు సత్కారం
- పలు పుస్తకావిష్కరణలు


రథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

సత్యదేవుడికి వేడుకగా రథోత్సవం

అన్నవరం, మార్చి 10: రత్నగిరివాసడైన సత్యదేవుడికి ప్రతి ఆదివారం ఆర్జితసేవగా తీసుకొచ్చిన రథోత్సవం భక్తుల గోవిందనామ స్మరణల నడుమ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు ఆలయ పీఆర్వో కృష్ణారావు టెంకాయి కొట్టి రథోత్సవం ప్రారంభించారు. మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ వేడుకగా ముమ్మారు స్వామి,అమ్మవార్లు రథంపై ఆశీనులై తూర్పురాజగోపురం చుట్టూ ప్రదక్షణ చేశారు.

వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిర హోమం


హోమ పూర్ణాహుతి గావిస్తున్న పండితులు

రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యంగిర హోమం నిర్వహించారు. ఉదయం 9గంటలకు పండితుల గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి పారాయణలు, జపములు, నిర్వహించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఇద్దరు దాతల నుంచి రూ.2లక్షలు విరాళాలుగా సమకూరాయి. అంగనంపూడికి చెందిన ఉప్పలపాటి నరేంద్రనాథ్ రూ.1,11,116, తునికి చెందిన పులవర్తి వెంకట జగన్నాధ గుప్తా రూ.1,00,100ను దేవస్థానం పీఆర్వో కృష్ణారావుకు అందజేశారు. ఈసందర్భంగా దాతను అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో ట్రస్టీ దోమాడ సుందరరావు తదితరులున్నారు.

వైభవంగా కుక్కుటేశునికి త్రిశూలస్నానం


కుక్కుటేశ్వరస్వామికి త్రిశూలస్నానం చేయిస్తున్న అర్చకులు

పిఠాపురం, మార్చి 10: కాకినాడజిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో ఉన్న రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్లకు త్రిశూల స్నానం నిర్వహించారు. కైతేపల్లి కుటుంబసభ్యులు ఉత్సవమూర్తులకు పూజలు జరిపి త్రిశూలస్నానం జరిపించారు. పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు స్వామికి అభిషేకం, అమ్మవా రికి కుంకుమార్చన జరిగాయి.రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న కల్యాణోత్సవాలు

పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రంలో వెలసి ఉన్న రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు సోమవారం రాత్రితో ముగియనున్నాయి. చివరిరోజు తెప్పోత్సవం, శ్రీపుష్పయాగం నిర్వహించనున్నారు. ఉదయం 6గంటలు నుంచి స్వామికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, రాత్రి 7గంటలు నుంచి పాదగయ పుష్కరిణిలో హంసవాహనంపై స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం నిర్వహిస్తారు. అనంతరం శ్రీపుష్పోత్సవం, ఏకాంతా సేవాగానం, స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకారం చేస్తారు. అనంతరం భక్తులకు దంపత తాంబూలాలు అందజేశారు. తెప్పోత్సవం, శ్రీపుష్పయాగానికి భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున అందు కు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో నారాయణమూర్తి తెలిపారు.

ఘనంగా త్రిశూల స్నాన పూజలు


దేవతామూర్తులను పల్లకీలో తీసుకెళుతున్న ఈవో, పండితులు

సామర్లకోట, మార్చి 10: కాకినాడజిల్లా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవ పూజలు పురస్క రించుకుని ఐదోరోజు ఆదివారం ఉదయం స్వామి,అమ్మవారికి త్రిశూలస్నాన పూజలు, తీర్థపు సేవ పూజలు ఘనంగా నిర్వహి ంచారు. ఆలయ కార్యనిర్వహనాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ ఈవో నీలకంఠం స్వయంగా పల్లకీని మోస్తూ కోనేరు పుష్కరిణి వద్దకు తోడ్కొని వచ్చారు. పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, సన్నిధిరాజు వెంకన్నబాబు, భీమేశ్వరశర్మ తదితరులచే వేదమంత్రోచ్ఛారణల మధ్య త్రిశూల స్నాన పూజలు నిర్వహించారు. సోమవారంరాత్రి స్వామివారికి, అమ్మవారికి శ్రీ పుష్పయాగోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో నీలకంఠం తెలిపారు.

ఘనంగా రథోత్సవం

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులతో శనివారం సాయంత్రం ప్రారంభించిన రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకు దేవీచౌక్ వద్ద రథం షెడ్ సెంటర్‌కు చేరుకుంది. వివిధ సంస్కృతిక ప్రదర్శనలు, బాణసంచా కాల్పుల మధ్య రథోత్సవ ఉత్సవమూర్తులను తిరిగి పల్లకీలో ప్రతి ష్ఠించి ఆలయానికి తోడ్కొనే సమయంలో బాణాసంచా కాల్చారు.

సాహిత్యం అనంతమైనది..

- సినీ గేయ రచయిత భువన చంద్ర
- ముగిసిన అఖిలభారత తెలుగు సాహితీ సదస్సు

పోర్టుసిటీ (కాకినాడ), మార్చి 10 : సాహిత్యం అనంతమైనదని ప్రముఖ సినీ గేయ రచయిత భువన చంద్ర అన్నారు. అఖిల భారత తెలుగుసాహితీ సదస్సు రెండోరోజు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వంగూరి ఫౌండేషన్, తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ సదస్సుకు పెద్దఎత్తున తెలుగు భాషాభిమానులు హాజరయ్యారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఫౌండేషన్ అధ్యక్షుడు వంగూరి చిట్టెన్‌రాజు ఈ సందర్భంగా భువనచంద్రకు జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం భువన చంద్ర మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు మాతృభాష పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎన్ని తరాలైనా తరగని ఆస్తి భాష ఒకటేనని అన్నారు. అనంత రం హాస్యరచనపై మాట్లాడారు. ఈ సందర్భంగా కౌముదీ, గలీవర్ సాహసయాత్రలు పుస్తకావిష్కరణలు జరిగాయి. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ తెలుగుపాట ప్రభావం-ప్రాభవం అంశంపై ప్రసంగించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జీవి పూర్ణచంద్ మన తెలుగు మరుగులు అంశంపై ప్రసంగించారు. లోలమాలం, అంక పుంకాలు, ఈతబంటి, కమకలి, ఉలుపాలు తదితర అచ్చు తెలుగు పదాల అర్థాలను సోదాహరణంగా సమగ్రంగా వివరించారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన యనమండ్ర శ్రీరామకృష్ణ-లలిత దంపతులను సత్కరించారు. కవి రాజ హంస లు అంశంపై డాక్టర్ ఓలేటి పార్వతీశం, తెలుగు పద్యం చమత్కారం గురించి ప్రసంగించారు. గజేంద్ర మోక్షం, వ్యక్తిత్వ వికాసం అంశంపై డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ, నిలువెత్తు నిత్యజీవన ప్రతిబింబం పుస్తక పరిచయ కార్యక్రమంలో యల మర్తి అనురాధ మాట్లాడారు. మధురానగర్ ప్రజా విద్యాలయం విద్యార్థులు ఇంగ్లీషు-తెలుగు అక్షరాల అనువాద కార్యక్రమంలో పాల్గొన్నారు. 25 మంది కవులు, కవయిత్రులతో కవి సమ్మేళనం జరిగింది. కాలగమనంతో కథావస్తువు అంశంపై జయంతి ప్రకాష్‌శర్మ, ప్రముఖ కవి విశ్వనాధ సత్యనారాయణ రచించిన మ్రోయి తుమ్మెద పుస్తకం గురించి, సుబ్బని లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఆదేవిధంగా నిజజీవితం నుంచి హాస్య రచనలపై డాక్టర్ కొచ్చర్లకోట జగదీష్, వేమన పద్యాలు-చందస్సు అలంకా రాలపై బేతవోలు రామబ్రహ్మం ప్రసంగించారు. అనంతరం కవిత్వంలో విజేతలైన ఆర్‌వీవీ రాజా, పొత్తూరి సీతారామరాజు, పి.నాగజ్యోతికి, రచనలో విజేతలైన గేదెల సింహాచలం, ఎంఆర్‌వీ సత్యనారాయణ, యలమర్తి అనురాధలకు వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో దంటు కళాక్షేత్రం అధ్యక్షుడు దంటు భాస్కరరావు, సదస్సు నిర్వహణ కమిటీ సభ్యులు మార్ని జానకిరామ్‌చౌదరి, కె.గౌరీనాయుడు, మంగిపూడి రాధిక, జ్యోస్యుల కృష్ణబాబు, బాలాంత్రపు సుచిత్ర, డాక్టర్ కాళ్లకూరి శైలజ పాల్గొన్నారు.


కౌముదీ పుస్తకావిష్కరణ, పాల్గొన్న సాహితీ వేత్తలు


భువన చంద్రకు జీవన సాఫల్య పురస్కారం అందజేస్తున్న దృశ్యం

14న వైసీపీలోకి ముద్రగడ

- సీఎం జగన్ సమక్షంలో విజయవాడలో చేరికకు తేదీ ఖరారు
- సీటు ఆశించలేదు.. కేవలం వైసీపీకి ప్రచారం
- వైసీపీ అధికారంలోకి వచ్చాక ఏ పదవి ఇచ్చినా సరే..!


మాట్లాడుతున్న ముద్రగడ

కిర్లంపూడి, మార్చి 10: కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ఆయన కుమారుడు గిరిబాబు వైసీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం కాకినాడజిల్లా కిర్లంపూడిలో తన నివాసంలో ముద్రగడ విలేకరుల సమావేశం నిర్వహించారు. ముద్రగడ మాట్లాడుతూ ఈనెల 14వతేదీన విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరేందుకు వెళ్తున్నానన్నారు. వైసీపీ నాయకులు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కన్నబాబు, ఎంపీ వంగా గీత ఇతర నాయకులు ద్వారా వచ్చిన పిలుపుమేరకు వారికి మద్దతుగా పార్టీలో చేరడంపై నిర్ణయం తీసుకున్నానన్నారు. మరిన్ని పథకాలు పేదలకు చేరేలా కృషిచేయడానికి పార్టీలో చేరుతున్నానన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ సీటు అడగకుండా, ఏదీ ఆశించకుండా పార్టీకి సర్వీసు చేయడం కోసమే పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. భగవంతుడి దయ వల్ల వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలని వచ్చాక అధినాయకులు ఏ పదవి ఇచ్చినా తీసుకోవడానికి సుముఖంగా ఉన్నానన్నారు. అంతేకానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో తనకు కానీ, తన కుమారుడికి కానీ సీటు అడిగే ఉద్దేశం పెట్టుకోలేదన్నారు. ప్రత్యక్ష రాజకీయంలో ఉన్నాననుకుని ముఖ్యమంత్రి జగన్ తరుపున ప్రచారం చేస్తానని ముద్రగడ తెలిపారు. వైసీపీ అధికారంలోకి రావడానికి పార్టీకి సేవ చేస్తానని తన వంతు శాయశక్తులా కృషిచేస్తానని అధినాయకులకు చెప్పానన్నారు.

మంత్రి సభకు జనాలు అరకొరే

- కుర్చీలను మడత పెట్టేసిన పంచాయతీ సిబ్బంది
- హుకుంపేటలో 'చేయూత' పంపిణీ సభ

రాజమహేంద్రవరంరూరల్, మార్చి10: ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లిందో లేక తీవ్ర వ్యతిరేకతో తెలియదుగాని మంచినీళ్ల, స్నాక్స్, బస్సులు వంటివి ఏర్పాటు చేసినా కార్యక్రమాలకు ప్రజలు హాజరుకావడం లేదు. మొదటి మీటింగ్‌కు ఫుల్‌గా వచ్చారు, రెండోసారి మీటింగ్‌కు తగ్గారు.. ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట పరిధిలోని నేషనల్ హైవే ఆనుకొని డీమార్టు పక్కనున్న ఖాళీ స్థలంలో ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. మంత్రి వేణుగోపాలకృష్ణ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్‌గా వచ్చినప్పటి నుంచి పింఛన్ల పంపిణీ, డ్వాక్రా మహిళల సున్నావడ్డీ, ఆదివారం చేయూత పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. చేయూత పంపిణీ కార్యక్రమానికి ఆరు వేలు జనసమీకరణ చేయాలని, వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలంటూ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. అయితే వారు అనుకున్న దానికంటే సగం మంది కూడా హాజరు కాకపోవడంతో మంత్రి అవాక్కయ్యారు. దీంతో ఖాళీగా వున్న కుర్చీలను మడత పెట్టాలంటూ చెప్పడంతో పంచాయతీ కార్మికులతో కుర్చీలను ఎత్తివేయించారు. మరొక విషయం ఏమిటంటే ప్రతి సమావేశానికి బస్సులు పంపించే పాఠశాలల యాజమాన్యం కూడా బస్సులను పంపించలేమంటూ చేతులెత్తేస్తోందని కొంతమంది అధికారులు చెవులు కొరుక్కుంటున్నారు. ఈనెల 7న ముఖ్యమంత్రి చేయూత బటన్ నొక్కారు. ఆదివారం (మార్చి 10) రూరల్ మండలం పరిధిలో చేయూత చెక్కును పంపిణీ చేయడం ఏమిటంటూ కార్యక్రమాల నిర్వహణ పేరుతో పార్టీ ప్రచారాలు చేసుకుంటూ పంచాయతీ, మండల పరిషత్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


కుర్చీలను ఎత్తివేస్తున్న పంచాయతీ సిబ్బంది

రేపు వందే భారత్ రెండో ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

- సికింద్రాబాద్ నుంచి విశాఖల మధ్య రాకపోకలు

సామర్లకోట, మార్చి 10: విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు రెండవ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 12న మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఈ రైలును ట్రయల్‌గా మంగళవారం సికింద్రాబాద్ నుంచి విశాఖకు ఒకవైపునకు మాత్రమే ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈమేరకు సామర్లకోట రైల్వేస్టేషన్‌కు ఆదివారంరాత్రి దక్షిణ మధ్య రైల్వే సీపీటీఎం అధికారి ఎం.ఏల్వేందర్‌యాదవ్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు ఆంధ్రజ్యోతి సేకరించిన సమాచారం ఇలాఉంది. ఇప్పటికే విశాఖ-సికింద్రాబాద్‌ల మధ్య ఒక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలు సాగిస్తున్న విషయం విదితమే. ఈ రెండు పట్టణాల మధ్య ప్రయాణికుల అవసరాలను రైల్వే గుర్తించి రెండవ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలోని అభివృద్ధి పనులకు, నూతన రైళ్లకు ఈనెల 12న శ్రీకారం చుట్టనున్నందున మంగళవారం సికింద్రాబాద్-విశాఖల మధ్య ట్రయల్ రన్‌గా రెండవ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రానున్నది. అధికారికంగా రెగ్యులర్‌గా ఈనెల 13న విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు రైలు నెం. 20708 గానూ, ఈనెల 15న సికింద్రాబాద్ నుంచి విశాఖకు రైలు నెం.20707 గానూ 8 కోచ్‌లతో ఈ రెండు నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమహేంద్రవరం, సామర్లకోటలలో ఆగనున్నాయి. గురువారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులలోనూ రాకపోకలు సాగించనున్నాయి. 20707 నంబరుగల వందే భారత్ రెండవ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్‌లో తెల్లవారుజామున 5.05 గంటలకు బయలుదేరి 6.39కి వరంగల్ చేరుతుంది. ఖమ్మం 7.43కి చేరి కొండపల్లి రూట్ మీదుగా విజయవాడకు 9.10కి చేరుతుంది. రాజమహేంద్రవరంనకు 11.02కి చేరుతుంది. 11.43కి సామర్లకోటకి చేరి దువ్వాడ మీదుగా విశాఖకు మధ్యాహ్నం 1.50కి చేరుతుంది. 20708 నంబరుగల వందేభారత్ రెండవ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖలో మధ్యాహ్నం 2.35కి బయలుదేరి దువ్వాడ మీదుగా సామర్లకోటకు సాయంత్రం 4.03 నిమిషాలకు చేరుతుంది. రాజమహేంద్రవరంనకు 4.38కి చేరి తిరిగి విజయవాడకు రాత్రి 6.40కి చేరుతుంది. కొండపల్లి మీదుగా ఖమ్మంనకు రాత్రి 10.03కి చేరుతుంది. వరంగల్‌కు రాత్రి 11.03కి చేరుతుంది. సికింద్రాబాద్‌కు రాత్రి 11.20కి చేరుతుంది. ఈనెల 12న లాంఛనంగా ట్రయల్ రన్ ప్రారంభించనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చరాక పురష్కరించుకుని సామర్లకోట, రాజమహేంద్రవరం స్టేషన్లలో ప్రయా ణికులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఈ రెండు స్టేషన్ల రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వన్‌స్టేషన్ వన్ సేల్ పేరిట స్టేషన్ ఆవరణలలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను కూడా మంగళవారం ప్రారంభించేలా ఆదేశాలను జారీ చేశారు.


వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

తోటలో కాలేజీ పుస్తకావిష్కరణ


మాట్లాడుతున్న డాక్టర్ పీవీ రమేష్

కాకినాడ రూరల్, మార్చి 10: కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలోని పరిపాలనా విభాగంలోగల ఎల్‌సీడీ హాల్లో ఆదివారం సాయంత్రం తోటలో కాలేజీ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపాణ్యం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఏపీ ప్రభుత్వ విశ్రాంత అదనపు చీఫ్ సెక్రటరీ పీవీ రమేష్ పాల్గొని 358 పేజీల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ముళ్లపూడి శ్రీనివాస ప్రసాద్ సంకలనంచేయగా డాక్టర్ ఎంవీ భరతలక్ష్మి, పైడా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా పీవీ రమేష్ మాట్లాడుతూ ఈపుస్తకంలో పిఠాపురం రాజా, రఘుపతి వెంకయ్యనాయుడు కలిసి ఆరోజుల్లో పీఆర్ కళాశాలను, ఏవిదంగా అభివృద్ధి చేశారో రచయిత తెలపడం జరిగిందన్నారు. పలువురు అధ్యాపకులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాపికొండలకు వెళ్లిన ఆరు బోట్లు


పాపికొండలకు వెళుతున్న పర్యాటక బోట్లు

దేవీపట్నం, మార్చి 10: ఆదివారం పాపికొండలకు ఆరుబోట్లలో సుమారు 450 మంది పర్యాటకులు వెళ్లారు. ముందుగా మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకుని గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు పూడిపల్లి, దేవీపట్నం, మంటూరు, కొండమొదలు గ్రామాలు మీదుగా పాపికొండలు చూసి వెనుదిరిగారు. పాపికొండలు అందాలు చూసి పర్యాటకులు మంత్రముగ్ధులయ్యారు.

ముగిసిన భావనారాయణస్వామి తిరునాళ్లు

- వైభవంగా సాగిన మాఘమాసోత్సవాలు



సర్పవరం జంక్షన్, మార్చి 10: కాకినాడ జిల్లాలోనే సర్పవరంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీభావనారాయణ స్వామి ఆలయంలో ఫిబ్రవరి 10 నుంచి మార్చి 10 వరకు నెలరోజులపాటు నిర్వహిస్తున్న మాఘమాస తిరునాళ్లు ఆదివారంతో ముగిశాయి. మాఘమాసోత్సవాల్లో భాగంగా అయిదో ఆదివారం శ్రీ భావనారాయణస్వామిని దర్శించుకునేందుకు ఉమ్మడిజిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ముందుగా భక్తులు భావనారాయణస్వామిని దర్శించుకున్న అనంతరం ఈశాన్యంలో గల లక్ష్మీదేవి, ఆగ్నేయంలో గల ఆదిశేషు శ్రీభావనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన పాలపొంగులను ఆవుపిడకలతో పొయ్యిపై తయారుచేసి భక్తిశ్రద్ధలతో స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. మాఘమాసంలో శ్రీభావనారాయణస్వామిని దర్శించుకుంటే దేశంలో ఉన్న 108 వైష్ణవ దేవాలయాలను దర్శించుకున్న ఫలితం దక్కుందని భక్తులు తెలిపారు. ఆలయ కమిటీ, దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుల్ల సుధాచందూ, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హాకీ చాంపియన్ షిప్‌లో ఉమ్మడి జిల్లా జట్టు ప్రతిభ

కాకినాడ అర్బన్, మార్చి 10: ప్రకాశం జిల్లా మైనంపాడులో జరిగిన రాష్ట్ర మహిళా హాకీ చాంపియన్‌షిప్‌ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు కైవసం చేసుకుంది. ఫైనల్‌లో అనకాపల్లి జట్టుపై 2.0 స్కోరుతో గెలుపొందింది. జట్టు శిక్షకుడిగా వి.రవిరాజు, మేనేజర్‌గా జి.దుర్గాదేవి, కెప్టెన్‌గా డా.నందిని వ్యవహరించారని హాకీ సంఘం జిల్లా కార్యదర్శి నంబూరి శ్రీనివాసరావు తెలిపారు.


రాష్ట్ర హాకీ మహిళా చాంపియన్‌షిప్ సాధించిన జిల్లా జట్టు

తలపై తారాజువ్వ పడి బాలిక మృతి

వీరంపాలెం శివరాత్రి ఉత్సవాల్లో అపశ్రుతి


మృతి చెందిన పుష్ప

తాడేపల్లిగూడెంరూరల్, మార్చి 10 : పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం మహా శివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం రాత్రి బాణసంచా కాలుస్తుండ గా తారాజువ్వ బాలిక తలపై పడి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దేవరపల్లి మండలం త్యాజంపూడికి చెందిన దాసరి పుష్ప (12) తన స్నేహితురాలితో కలిసి శివరాత్రి ఉత్సవాల ఊరేగింపు తిలకించేందుకు వచ్చింది. ఊరేగింపులో భాగంగా బాణసంచా కాలుస్తుండగా జువ్వ విఫలమై బాలిక తలపై పడింది. దీంతో పుష్ప తలకు తీవ్రగాయమై రక్తస్రావమైంది. అపస్మారక స్థితికిచేరి మృతిచెందింది. బాలిక మృతదేహాన్ని తాడేప ల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్టు సీఐ రమేష్ తెలిపారు.

త్యాజంపూడిలో విషాదఛాయలు


దాసరి పుష్ప (ఫైల్)

దేవరపల్లి, మార్చి 10: దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన దాసరి చిట్టి, లక్ష్మీ దంపతుల కుమార్తె పుష్ప(16) యర్న గూడెం జడ్పీహైస్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. శివరాత్రి సందర్భంగా సెలవులు రావడంతో తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడ బాలత్రిపుర సుందరిపీఠం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2వరోజు శనివారంరాత్రి బాణసంచా కాలుస్తుండగా పుష్ప తలపై టపాస్ పేలడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. త్యాజంపూడిలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. దాసరి చిట్టి, లక్ష్మీలకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఒక కుమారుడు వ్యవసాయ కూలీ పనిచేస్తుండగా రెండో కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. కుమార్తె పుష్ప యర్నగూడెం హాస్టల్‌లో ఉంటూ 9వ తర గతి చదువుతోంది. స్వగ్రామమైన త్యాజంపూడిలో సెలవులకు వెళ్లి బాబాయ్ కుమార్తెతో కలిసి వీరంపాలెం ఉత్సవాలు చూడడానికి వెళ్లింది. ఈ ప్రమాదంతో త్యాజంపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి. హైస్కూల్ హెచ్ ఎం.ఊబా చంద్రరావు, సర్పంచ్ కుసులూరి స్వరూపరాణి సంతాపం వ్యక్తంచేశారు.

మన్యం బంద్ ప్రశాంతం

చింతూరు, మార్చి 10 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుని నిరసిస్తూ గిరజన సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం బంద్ ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగింది. వ్యాపార సముదాయాలు, పెట్రో బంక్‌లు, హోటల్లు మూసివేసి గిరిజనుల డిమాండ్లకు మద్దతు ఇచ్చారు. బంద్‌లో భాగంగా గిరిజన సంఘాల నా యకులతో పాటు పలువురు గిరిజనులు, వివిధ పార్టీలకు చెందిన గిరిజన నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు ర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్, సీపీఎం జిల్లా నాయకుడు సీసం సురేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ దగా డీఎస్సీని ప్రకటించి గిరిజనులపట్ల తన చిత్తశుద్ధిని ప్రక టించుకుందని ఆరోపించారు. జీవో నెం.3అమలుకు వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చట్టబద్ధత తీసుకురాకుండా మిన్నకుండి పోయిందని, దీంతో చదువుకున్న ఆదివాసీ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలు సంపూర్ణ అభివృద్ధిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. ఆదివాసీ ప్రాంతంలో నూటికి నూరుశాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అప్పటివరకు గిరిజనులు ఐక్య ఉద్యమాలకు నడుం బిగించాల్సి ఉందన్నారు. ఉద్యమాలతోనే హక్కులు సాధించుకునే అవకాశం ఉందన్నారు. గిరిజన నాయకులు దిలీప్, శీలం తమ్మయ్య, పాండ్రు నాగార్జున, మొట్టుం రాజయ్య, కారం సుబ్బారావు, తీగలరవి, భీమయ్య పాల్గొన్నారు.

రంపచోడవరంలో బంద్

రంపచోడవరం మార్చి 10: రంపచోడవరంలో మన్యం బంద్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఆదివారం ఉదయం సీపీఎం, సీఐటీయూ గిరిజన సంఘం నాయకులు ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. జీవో నెం.3, స్పెషల్ డీఎస్సీ, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ జిల్లాలో ఆదివారం బంద్ నిర్వహించగా రంపచోడవరంలో చేసిన బంద్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మట్ల వాణిశ్రీ , సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు (గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు) లోతా రామారావు తదితర నాయకులు ఉన్నారు.


చింతూరులో బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు


కూనవరంలో రోడ్డుపై వాహనాలు ఆపి నిరసన తెలుపుతున్న గిరిజన సంఘం నాయకులు

కాకినాడ

వృథాగా పోతున్న తాగునీరు



తాగునీరు వృథా!

ఏలేశ్వరం, మార్చి 10: పట్టణంలో శివాలయం వీధి, మెక్కారావు కాలనీ, సువ్వయ్యమ్మ పేటలలో కుళాయి ట్యాప్‌లు లేకపోవడంతో కొద్దిరోజులుగా తాగునీరు వృథాగా పోతుంది. దీనిపై మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి వృథా అరికట్టాలని కోరుతున్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం!

గోతులతో అధ్వానంగా మారిన రోడ్లు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు



ప్రత్తిపాడు మండలం కిత్తమూరిపేట వద్ద రహదారిలో పైకి తేలిన రాళ్లు



కాకినాడలో నాలుగురోడ్ల కూడలి వద్ద అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

ప్రత్తిపాడు, మార్చి 10: ప్రత్తిపాడు మండలంలో గ్రామీణ రహదారులతో పాటు జాతీయ రహదారి కూడా ప్రాణసంకటంగా మారాయి. మండలంలోని పలు గ్రామీణ రహదారులకు గడిచిన 5ఏళ్లుగా ఎటువంటి మరమ్మతులు జరగక అగాదాలు వంటి గోతులతో ప్రమాదకరంగా మారాయి. ప్రత్తిపాడు, ఏలూరు రహదారి, పెద్దిపాలెం, కిత్తమూరిపేట ధారపల్లి రహదారి, పోతులూరు, వాకపల్లి రహదారి, వెంకటనగరం, తోటపల్లి రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. పెద్దిపాలెం వేములపాలెం, గోకవరం మీదుగా మెట్టుచింత వెళ్లే రహదారి శిథిలమై చిద్రంగా మారింది. పెదశంకర్లపూడి, చినశంకర్లపూడి రహదారులు దెబ్బతిన్నాయి. ఈ రహదారులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోగా తరుచూ ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. ఈ మార్గాల్లో ప్రయాణించే వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ఇదిలా ఉంటే మండలంలోని 16వనెంబరు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌రద్దీ విపరీతంగా పెరిగిపోవడంతో ప్రమాదాలు వెంటవెంటనే జరుగుతున్నాయి. ఫారెస్ట్ చెక్‌పోస్టు సెంటర్ సంతోషి మాత గుడి సెంటర్, నరేంద్రగిరి, రాచపల్లి అడ్డురోడ్డు, ధర్మవరం బైపాస్ రహదారి కూడళ్ల వద్ద హైవేపై ప్రమాదాలు సర్వసాధారణమయ్యాయి. పాలకులు,అధికారులు దెబ్బతిన్న రహదారులను అభివృద్ధి పరిచి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాలుగురోడ్ల కూడలిలో ప్రమాదాలు

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 10: నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేపడుతున్న పాలకులు, అధికారులు చేపట్టే కొన్ని అభివృద్ధి పనుల్లో కూడా ప్రజలకు కష్టాలు తప్పడంలేదు. నగరంలో పెరుగుతున్న జనాభాను, ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కొండయ్యపాలెం రైల్వేగేట్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టి ఎన్నో అవంతరాల మధ్య ఎట్టకేలకు ఫ్లై ఓవర్‌ను సీఎం జగన్ కాకినాడ వచ్చిన సందర్భంలో ప్రారంభించారు. అయితే అక్కడ ఇంకా పూర్తిస్థాయిలో రోడ్డు పనులు, కూడలిలో సర్కిల్ నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. బ్రిడ్జి నిర్మించినప్పటికీ ఎవరు ఎటు వెళ్తున్నారో తెలియకుండా ఎవరు ఇష్టం వచ్చినట్లు వాళ్ల వాహనాలు నడుపుతుండడంతో కూడలి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. కొండయ్యపాలెం రైల్వేగేట్ వద్ద ఫ్లైఓవర్ నుంచి నేరుగా ఐటీఐ రోడ్డుకి భానుగుడి నుంచి జీపీటి కలుపుతూ వేసిన రోడ్‌కి శారదదేవిగుడి సమీపంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద రోడ్డు వేయకుండా వదిలేయడంతో దుమ్ము, ధూళి లేచి కళ్లల్లో పడుతుండడంతో పాటు మధ్యలో ఎటువంటి సర్కిల్ నిర్మించకపోవడంతో బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు వేగంగా రావడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మించి సర్కిల్ ఏర్పాటు చేసి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

అప్రోచ్‌రోడ్డు మరిచారు

సామర్లకోట, మార్చి 10: సామర్లకోట-పిఠాపురం రోడ్డులో బ్రౌన్‌పేట శివారు ఏలేరు కాలువపై ఇటీవల నిర్మించిన వంతెనకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు నిర్మించకుండా తాత్కాలిక పనులతో ఆర్‌అండ్‌బీ అధికారులు చేసిన నిర్లక్ష్యానికి ఆ రోడ్డున వాహనదారులు గోతుల్లో పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. మరికొందరు తీవ్ర గాయాలతో మృత్యువాత పడుతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్ధరాత్రి గోతులు కనిపించకపోవడంతో ద్విచక్రవాహనం బోల్తాపడింది. దీంతో తీవ్ర గాయాలతో కాకినాడ ఆస్పత్రిలో చేరిన పెద్దాపురంనకు చెందిన వేల్పూరి సత్యవతి చికిత్సపొందుతూ ఆస్పత్రిలోనే మృతిచెందగా ఆమె కుమారుడు అప్పారావు ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఇదే రీతిలో ఇటీవల 4 ప్రమాదాలు జరిగి ఆరుగురు ఆస్పత్రుల పాలయ్యారు. అసలే వంతెన నిర్మాణం సుమారు నాలుగేళ్ల పాటు తీవ్ర జాప్యంతో నిర్మించగా పూర్తి అనంతరం అప్రోచ్‌రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో ప్రమాదాలు జరుగున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, ఆర్‌అండ్‌బీ అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించి అప్రోచ్‌రోడ్డుల నిర్మాణాలు పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.



సామర్లకోట: పిఠాపురం రోడ్డులో నిర్మించిన వంతెన వద్ద ఇరువైపులా అసంపూర్తిగా ఉన్న అప్రోచ్ రోడ్డు

గోతులున్నాయి జాగ్రత్త

గండేపల్లి, మార్చి 10: మండలంలో రామేశ్వరంపేట జంక్షన్‌లో రహదారి పూర్తిగా గోతులమయంగా మారడంతో ప్రయాణికులు ఆ గోతుల్లో పడి గాయాలపావుతున్నారు. గోతులు పూడ్చాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో రహదారిపై గోతులున్నాయని అక్కడ సిమెంట్ దిమ్మతో కూడిన కర్రలను నిలబెడుతున్నారు. అయినప్పటికీ అధికారులు గోతులు పూడ్చడం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రోడ్ల భద్రతే గాలికొదిలేశారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



గండేపలి: రామేశంపేట జంక్షన్‌లో రహదారి మధ్యలో గొయ్యి ఉందని తెలిసేలా కర్ర దిమ్మ పెట్టిన దృశ్యం

యనమల, జ్యోతులను కలిసిన తోట నవీన్

టీడీపీ, జనసేన, బీజేపీ గెలుపు కోసం పనిచేస్తానని వెల్లడి

కిర్లంపూడి/జగ్గంపేట, మార్చి 10: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ టీడీపీలో తిరిగి యాక్టివ్ అయ్యారు. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూను ఆదివారం కలిశారు. క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ గెలుపు కోసం పనిచేస్తానని, జగ్గంపేట నియోజకవర్గంలో నెహ్రూ విజయానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని నవీన్ పేర్కొన్నారు. జడ్పీటీసీ తోట గాంధీ, బస్వా వీరబాబు, తూము కుమార్, నీలం శ్రీను, భూపాలపట్నం ప్రసాద్ ఉన్నారు.

'కష్టపడిన వారికి సముచితస్థానం కల్పించాలి'

సర్పవరం జంక్షన్, మార్చి 10: టీడీపీలో కష్టపడి పని చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు అధిష్టానం సముచితస్థానం కల్పించాలని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా కోరారు. పార్టీలో పదవి విషయంలో బాబా పేరును అధిష్టానం పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అశోక్‌నగర్‌లో బాబా నివాసంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో రూరల్ నియోజకవర్గంలో కార్యకర్తలతో కలిసి ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లిన బాబాకు సముచితస్థానం కల్పించాలని మాజీ జడ్పీటీసీ సత్యవతి భర్త కాకరపల్లి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ కొండా వినాయక్ డిమాండ్ చేశారు. కోఆర్డినేటర్ పదవికి తన పేరును పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల బాబా ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీలోనే కొనసాగుతానని,కార్యకర్తలు ఆందోళన చెందవద్దని కోరారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రత్తిపాడు, మార్చి 10: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి ఆధారపడి ఉందని ప్రత్తిపాడు ఇన్‌చార్జ్ వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. మండలంలోని పొదురుపాక గ్రామంలో ఆదివారం మీ కోసం మీ ఇంటికి మీ సత్యప్రభ కార్యాలయంలో భాగంగా ఆమె పర్యటించి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులమయంగా మారి అన్ని రంగాల్లోను అభివృద్ధి కుంటిపడిందన్నారు. ప్రత్తిపాడు చర్చిలో దైవ సేవకులతో సత్యప్రభ ప్రార్థనలు నిర్వహించారు. పొదురుపాక కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకట్రావు, ఉమ్మడి అన్నవరం, విరటా వీరబాబు, రెల్లి అన్నవరం, పట్టెం అప్పారావు, పట్టెం పాపారావు, బండి బాబురాజు, నిమ్మల అప్పారావు, వంతాడ శివ, రొంగల యమున, రేచుకట్ల లోవరాజు, పల్లా గోపి, తాతారావు ఉన్నారు.

'వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి'

కోటనందూరు, మార్చి 10: రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తుని టీడీపీ ఇన్‌చార్జి యనమల దివ్య అన్నారు. మండలంలోని బిళ్లనందూరు గ్రామంలో ఆదివారం టీడీపీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు అధ్యక్షతన మీఇంటికి మీదివ్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 50 రోజులు చాలా కీలకమని ప్రతీ కార్యకర్త సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బైలపూడి శ్రీరామమూర్తి, మాతిరెడ్డి బాపిరాజు, మోతుకూరి వెంకటేష్, సుర్లలోవరాజు, డి.చిరంజీవిరాజు, వెలగా వెంకట కృష్ణారావు, గుడివాడ అప్పలనాయుడు మాష్టారు, అంకంరెడ్డి రమేష్, రాంబాబురాజు,లెక్కల భాస్కర్ పాల్గొన్నారు.

'కేంద్రప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు'

ప్రత్తిపాడు, మార్చి 10: కేంద్రప్రభుత్వ పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్, మండల కమిటీ అధ్యక్షుడు కందా వీరస్వామి చెప్పారు. మండలంలోని ఉత్తరకంచి గ్రామంలో ఆదివారం బీజేపీ ప్రజాపోరు యాత్రలో భాగంగా సమావేశం నిర్వహించి ప్రధాని మోదీ క్యాలెండర్‌లు, కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశాభివృద్ధికి అందిస్తున్న సేవలను, సంక్షేమాన్ని గుర్తించి కేంద్రం, రాష్ట్రంలో బీజేపీకి విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కమిటీ నాయకులు గున్నాబత్తుల రాజబాబు, ఇంటి బాబురావు, చింతాకుల రామకృష్ణ తదితరులున్నారు.

'టీడీపీతోనే బీసీలకు బంగారు భవిష్యత్'

తొండంగి, మార్చి 10: టీడీపీతోనే బీసీ కులాలకు బంగారు భవిష్యత్ ఉందని తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ తెలిపారు. ఆదివారం జీఎంపేట గ్రామంలో టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదలకు అనువైన అనేక పథకాలతో పాటు బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీలకు పెద్దపీట వేశారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. టీడీపీ జిల్లా మత్స్యకార అధ్యక్షుడు కోడ వెంకట రమణ, టీడీపీ మండలాధ్యక్షుడు చొక్కా అప్పారావు, కాశీ, మంగ, తాటిపర్తి శ్రీనివాసరావు, జగన్నాధం రాంబాబు పాల్గొన్నారు.

'పరీక్షల విధుల నుంచి మినహాయింపునివ్వాలి'

పిఠాపురం, మార్చి 10: ప్రత్యేక, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఉపాధ్యాయులకు పరీక్షల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డిమాండ్ చేశారు. వారు కాకినాడ జిల్లా డీఈవో రమేష్‌ను కలిసి వినతి అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, చంటిబిడ్డ తల్లులు, గర్భిణులైన ఉపాధ్యాయులు, 55 ఏళ్ల నిండిన వారిని పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్, స్పాట్‌వాల్యూయేషన్ డ్యూటీలు నుంచి తప్పించాలని కోరారు. పీజీటీలకు ఇంక్రిమెంట్ చేసుకునేందుకు డీటీవోలకు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

'ఫొటోగ్రాఫర్ కుటుంబానికి న్యాయం చేయాలి'

గండేపల్లి, మార్చి 10: గత నెల 26న జరిగిన విశాఖ జిల్లా మధురవాడ పోతిన సాయివిజయ పవన్‌కల్యాణ్ హత్య సంఘటనపై న్యాయం చేయాలని గండేపల్లి ఫొటోగ్రాఫర్ల యూనియన్ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఫొటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలని, ఆ ఫొటోగ్రాఫర్ కుటుంబానికి తక్షణం న్యాయం చేపట్టాలని ధర్నా చేశారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు పి.సూరిబాబు, బి.కోటేశ్వరరావు, కడియాల సత్యనారాయణ, పల్లి సత్తిబాబు, దాసరి ధనకుమార్ పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక భావనతో ఉండాలి'

గండేపల్లి, మార్చి 10: ప్రతీ ఒక్కరూ ఆధ్మాతిక భావనతో ఉండాలని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. సూరంపాలెంలో ఆదివారం సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల కోరిక మేరకు ప్రవచనాలు చెప్పారు. భక్తిభావంతో ఉంటూ దైవచింతనతో మెలగాలన్నారు. కార్యక్రమంలో కుంచే రాజా, కుంచే చినబాబు, పోసిన బాబురావు, గంగాధర్, కొట్టు శివరామకృష్ణ, నల్లల శివ, కమిటీ సభ్యులు వానపల్లి సుబ్బారావు, పిండి సత్తిబాబు, గల్లా కృష్ణమాధవ్,బొల్లా బాబురావు ఉన్నారు.

సత్యప్రియకు మోస్ట్ ఇన్‌స్పైరింగ్ టీచర్ అవార్డు

పిఠాపురం, మార్చి 10: పట్టణానికి చెందిన యోగా టీచర్ వనం సత్యప్రియకు మోస్ట్ ఇన్‌స్పైరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. చెన్నైకు చెందిన నోవా మేగజైన్ (వరల్డ్ రికార్డ్స్) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సత్యప్రియకు ఈ అవార్డును ప్రదానం చేసింది. గతంలో ఈమెకు ఇంటర్నేషనల్ యోగా సేవక్ ప్రైమ్ అవార్డు, నేషనల్ స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ అవార్డులు లభించాయి. యోగా ఇంటర్నేషనల్ జడ్జిగా, కోచ్‌గా ఈమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఆమెను వివిధ సంఘాల ప్రతినిధులు అభినందించారు.

మలద్వారా క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

జీజీహెచ్ (కాకినాడ) మార్చి 10 కాకినాడ ఆర్‌ఎంసీ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో కోలో రెక్టల్ మాలిగ్నెన్సి (మలద్వార క్యాన్సర్)పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జీజీహెచ్‌లోని సర్జరీ విభాగం సమావేశ మందిరంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎంపీఆర్ విఠల్ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. డా.ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా.కె బాబ్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేడియేషన్ అంకాలజిస్ట్ డా.కె.ప్రదీప్ మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం, అతిగా మాంసహారం తీసుకోవడం, జంక్ ఫుడ్‌లను తీసుకోవడం ఈ క్యాన్సర్‌కు మూలకారణమన్నారు. డా.రాంజీనరేంద్ర, డా.కౌశిక్ హరి, డా.చంద్రకల్యాణ్, డా.జి.మురళీధర్, డా.పి. రాధాకృష్ణ, డా.శ్రీనివాసమూర్తి క్యాన్సర్‌లోని పలు వ్యాధులపై అవగాహన కల్పించారు.

సినిమా గైడ్

కాకినాడ

ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్స్: భీమా, గామి, ప్రేమలు, వి లవ్ బ్యాడ్‌బాయ్స్, హనుమాన్

దేవీ మల్టీప్లెక్స్ 4 స్క్రీన్స్: భీమా, గామి, ప్రేమలు, బుజ్జిగాడి, ఆపరేషన్ వాలైంటైన్,బాబుసెంబర్ 1, దున్, బుజ్జిట

తిరుమల	:	భీమా
లక్ష్మి	:	భీమా
సీ అండ్‌సీ1	:	గామి
సీ అండ్‌సీ2	:	ప్రేమలు
శ్రీప్రియ	:	గామి
పద్మప్రియ	:	ప్రేమలు
సత్యగౌరి	:	గామి, ప్రేమలు
సూర్య 1	:	గామి
సూర్య 2	:	భీమా

బాధితుడికి సాయం

కాకినాడ సిటీ, మార్చి 10: ప్లంబింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కంటికి రాయి తగిలి చూపు కోల్పోయి జీవనోపాదికి ఇబ్బంది పడుతున్న దుమ్ములపేటకు చెందిన దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు 10వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు రూ.5 వేలు, 2 బియ్యం బస్తాలు అందజేశారు. వార్డు ఇన్‌చార్జి చోడిపల్లి సతీష్, నాయకులు చోడిపల్లి ప్రేమానందం, మేరుగు రాజన్న, అనుసూరి శ్రీనివాస్, కొయ్య తాతారావు, పూజారి శ్రీను, గంట నూకరాజు, సూరాడ సత్యం, ఎరుపిల్లి సత్యం పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసేవారికి సముచిత స్థానం

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



తుని రూరల్: టీడీపీలో చేరినవారితో యనమల



ప్రత్తిపాడు: టీడీపీలోకి ఆహ్వానిస్తున్న సత్యప్రభ

తుని రూరల్, మార్చి 10: కష్టపడి పనిచేసే వారికి టీడీపీలో సముచిత స్థానం ఉంటుందని రాష్ట్ర ప్రతిపక్ష నేత, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. తేటగుంటలో యనమల స్వగృహంలో ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు, బోడాల జమీల్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి యనమల స మక్షంలో టీడీపీలోకి చేరారు. వారికి యనమల పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ఎ.శ్రీనివాసరావు, బి.కిరణ్, బి.బాబి, కె.శ్రీనివాస్, పి.హేమంత్, ఎ.శివసాయి, కె.వంశీ ఉన్నారు. కార్యక్రమంలో కొప్పన రమేష్, బొబ్బిలి వెంకటరమణ, నాళం వెంకటరమణ, పంచాడ శ్రీనివాస్, చోడిశెట్టి దొంగబాబు, పోలిశెట్టి ధారబాబు పాల్గొన్నారు. తునిలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు సమక్షంలో అగ్రపేట గ్రామ టీడీపీ నాయకులు చేపల జగన్నాధరం ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలోకి చేరారు. వారికి కృష్ణుడు పార్టీ కండువాలు కప్పారు.

ప్రత్తిపాడులో...

ప్రత్తిపాడు, మార్చి 10: ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయం వద్ద శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. అన్నవరం టీడీపీ నాయకులు సరమర్ల మధుబాబు, బండారు సురేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వరుపుల సత్యప్రభ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ఎం.సాయిగణేష్, గింజాల శంకర్, పెండ్యాల వెంకట్, కాకరపల్లి శ్రీను, జి.రాజు, ఆవాల పాప, చిత్రాడ వీరబాబు ఉన్నారు. టీడీపీ అమలాపురం పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా శివ, శంఖవరం టీడీపీ మండలాధ్యక్షుడు బద్ది రామారావు, పర్వత సురేష్, బద్దిరమణ, డాక్టర్ ఓలేటి లక్ష్మినారాయణ, కీర్తి సుభాష్, రాయి శ్రీనివాస్, బాబురావు, దొర తదితరులు పాల్గొన్నారు.

100 కుటుంబాలు చేరిక

జగ్గంపేట, మార్చి 10: గోకవరం మండలం కృష్ణునిపాలెం పంచాయతీలోని వెంకటాపురం, రామన్నపాలెం గ్రామాల నుంచి వైసీపీకి చెందిన ఎస్సీలు, బీసీలు సుమారు 100 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నెహ్రూ ఆహ్వానించారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కాకినాడలో 'జనసేన మేము సిద్ధం'

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 10: 5వ డివిజన్ మాధవ నగర్ కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో జనసేన పార్టీ సిటీ ఇన్‌చార్జి ముత్తా శశిధర్ నాయకత్వంలో సిటీ జనరల్ సెక్రటరీ పెద్దిరెడ్డి ఉదయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో జనసేన మేము సిద్ధం అనే కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ ప్రజలకు ఇళ్ల ఇస్తామంటూ సిటీకి దూరంగా వేరే గ్రామంలోకి పంపించడానికి సీఎం జగన్ సిద్ధంగా ఉన్నారా అని శశిధర్ ప్రశ్నించారు. అట్ల సత్యనారాయణ, బడే కృష్ణ, అడ బాల సత్యనారాయణ, టేకు రాము, కనిగిరి సుభాష్, పానుగంటి మణికంఠ, మైగాపుల వంశీ, చోడిశెట్టి సతీష్, రామారావు పాల్గొన్నారు.

అడవిరాజులబాబు పండుగ

కోటనందూరు, మార్చి 10: మండలంలో కెఎస్.కొత్తూరు గ్రామానికి భక్తులు అడవిరాజులబాబు గుడికి పాదయాత్రగా తరలివెళ్లారు. ఈ గ్రామం నుంచి సుమారు 10 కిలోమీటర్లమేర నడచి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సుమారు 500 మంది మొక్కులు తీర్చుకుని అనంతరం అక్కడేవంటలు చేసుకుని సాయంత్రానికి తిరిగి వచ్చారు.

రౌతులపూడి: రాజవరం గ్రామంలో అడవిరాజులుబాబు గుడికి భక్తులు పోటెత్తారు. పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి రాజులుబాబు గుడి సమీపంలో జడీమామిడితోటల్లో సంహపక్తి భోజనాలు చేశారు.

కేంద్ర బలగాల కవాతు

కిర్లంపూడి, మార్చి 10: మండలంలోని గోనేడ, కృష్ణవరం గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలతో ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. సమస్యాత్మకమైన గ్రామాలు కావడంతో రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని పెద్దాపురం డీఎస్పీ ఎం.లలితకుమారి తెలిపారు. శాంతియుత వాతావరణ పరిస్థితులు కల్పించడానికి ఈ కవాతు దోహదం చేస్తుందన్నారు. జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, కిర్లంపూడి ఎస్ఐ జబీర్ పాల్గొన్నారు.

కట్టమూరులో శ్రీపుష్పోత్సవం

పెద్దాపురం, మార్చి 10: మండలంలోని కట్టమూరు గ్రామంలో రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి వారి శ్రీపుష్పోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకుడు కొత్తలంక శివరామ్మూర్తి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. స్వామీ, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

సినీ గేయ రచయితకు సత్కారం

పోర్టుసిటీ (కాకినాడ), మార్చి 10: ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్రను బీజేపీ కాకినాడ సిటీ కన్వీనర్ గట్టి సత్యనారాయణ సత్కరించారు. అఖిల భారత తెలుగు సాహితీ సదస్సులో పాల్గొనేందుకు కాకినాడ విచ్చేసిన భువనచంద్రను ఆదివారం భానుగుడి సెంటర్‌లోని సత్యనారాయణ కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు రాజా రమ పద్మజలను సత్కరించారు.

గిరిజనులకు దుప్పట్లు అందజేత

రౌతులపూడి, మార్చి 10: రాఘవపట్నంలో గిరిజనులకు ఆదివారం లయన్స్ గవర్నర్ గోపాలరావు ఉచితంగా దుప్పట్లు అందజేశారు. గ్రామాల్లో లయన్స్ అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లా లయన్స్ చైర్మన్ పర్వత జానకీదేవి, యువనేత పర్వత వివేక్, పసగడుగుల నాని, మాజీ జడ్పీటీసీ చేన్నాడ సత్తిబాబు గోపాలరావును సన్మానించారు.



సామర్లకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజప్ప

'టీడీపీని గెలిపించాలి'

సామర్లకోట, మార్చి 10: రాష్ట్రాన్ని అప్పులమయంగా మిగిల్చి అభివృద్ధి నిరోధకలుగా ఉన్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ద్వారా టీడీపీ గెలిపించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఆదివారం రాత్రి సామర్లకోటలో దళిత వాడలైన బ్రౌన్‌పేట, కుమ్మరి వీధి, ఆదియాంధ్రపేట, పశువులమ్మ గుడి వీధిలో ఎన్నికల ప్రచారాన్ని రాజప్ప నిర్వహించారు. టీడీపీ స్వర్ణయుగ పాలనను తిరిగి తెచ్చేందుకు టీడీపీ, జనసేనల కూటమి విజయం అవసరమన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలబైరవస్వామికి పూజలు

పెద్దాపురం: స్థానిక విశ్వేశ్వర చంద్రశేఖరస్వామి దేవస్థానంలో కాలబైరవస్వామికి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో రాజప్పకు దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనాలను అందచేశారు. మహారాణి సత్రం మాజీ చైర్మన తూతిక రాజు తదితరులున్నారు.

జ్యోతుల నవీన్ ప్రచారం

జగ్గంపేట రూరల్, మార్చి 10: మండలంలోని పట్టణం గ్రామంలో టీడీపీ జిల్యా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలందరూ త్వరలోనే వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడతారని, టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. బుర్రి సత్తిబాబు, బసవ చిన్నబాబు, మారిశెట్టి భద్రం, ఫైడిపాల సూరిబాబు, నకిరెడ్డి సూర్యవతి పాల్గొన్నారు.

నేడు బుచ్చిబాబు ప్రచారం

తాళ్లరేవు, మార్చి 10: ముమ్మిడివరం టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు సోమవారం ఉదయం మండలంలో పిల్లంక గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని.. టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని టీడీపీ సీనియర్ నేత టేకుమూడి లక్ష్మణరావు కోరారు.

నేడు సామర్లకోట కౌన్సిల్ సమావేశం

సామర్లకోట, మార్చి 10: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు చైర్‌పర్సన్ జీ.అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు కమిషనర్ జాస్తి రామారావు తెలిపారు. పట్టణాభివృద్ధి దృష్ట్యా అజెండాలోని అంశాలు పొందుపరిచినందున కౌన్సిలర్లు హాజరుకావాలన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో నాగబాబు ప్రతిభ

కాకినాడ అర్బన్, మార్చి 10: మాస్టర్ అథ్లెటిక్స్‌లో కాకినాడ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి యాతం నాగబాబు పలు పతకాలు సాధించారు. ఈ నెల 9,10న కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన సౌత్ ఇండియన్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో నాగబాబు పాల్గొన్నారు. 400 మీటర్ల విభాగంలో రెండో స్థానంలో నిలిచి రజత పతకం, 800 మీటర్లలో మూడో స్థానం, 200 మీటర్లలో నాలుగోస్థానంలో నిలిచి పతకాలు సాధించారు. 2013 నుంచి 2024 వరకు వివిధ పోటీల్లో 60 పతకాలు సాధించారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై వైసీపీ నిర్లక్ష్యం

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ



రాపర్తిలో కరపత్రాలు అందజేస్తున్న వర్మ

పిఠాపురం రూరల్, మార్చి 10: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, ఐదళ్ల పాలనలో ఒక అభివృద్ధి పని చేయలేకపోయారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ విమర్శించారు. పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, మన ఇంటికి మన వర్మ కార్యక్రమాలను నిర్వహించారు. వర్మ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని వైసీపీ నేతలు గొప్పలు చెప్పుకోవడం మినహా జరిగింది శూన్యమన్నారు. గ్రామపంచాయతీల నిధులను ప్రభుత్వం దారి మళ్లించారని దీంతో పంచాయతీల ద్వారా ఏ పని చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇళ్లపట్టాలు ఇవ్వడం మినహా వారికి కనీసం స్థలాలు చూపించలేదని మండిపడ్డారు. స్థానికుడిగా, మీలో ఒకడిగా ఉన్న తనకు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వర్మను ఆశీర్వదించాలి'

కొత్తపల్లి, మార్చి 10: రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని, నిరంతరం ప్రజాసేవలో ఉండే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన సతీమణి లక్ష్మీదేవి కోరారు. కొమరగిరి పంచాయతీ ఆనంద నగర్, నాగంపేటలలో పర్యటించి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు అనిశెట్టి సత్యానందరెడ్డి, కటారి రాజబాబు, బత్తుల చైతన్యరాజేష్, రాయుడు శ్రీరాములు, కె సూర్యప్రకాశ్ రావు, కె.లోవరాజు, బి.సత్యవరప్రసాద్, కె.రామకృష్ణ, వేమగిరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కన్నబాబు చేసిన అభివృద్ధి ఏమీలేదు

జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి నానాజీ



కాకినాడ రూరల్: జనసేనలోకి ఆహ్వానిస్తున్న నానాజీ

కాకినాడ రూరల్, మార్చి10: కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు చేసిన అభివృద్ధి ఏమీలేదని, వైసీపీ నుంచి జనసేనలో చేరుతున్న నాయకులకు పార్టీ కండువాలు వేయడానికి చేతులు లాగుతున్నాయని కాకినాడ రూరల్ టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. రూరల్ మండలం గంగనాపల్లిలో ఆదివారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరంగు శ్రీనివాస రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుర్రా నాగబాబు ఆధ్వర్యంలో సుమారు 350 మంది వైసీపీ నాయకులు పంతం నానాజీ, టీడీపీ నేత డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సమక్షంలో జనసేనలో చేరారు. వైసీపీ కాకినాడ పార్లమెంట్ ఎస్సీసెల్ సంయుక్తకార్యదర్శి పొండ్రంకి రాజు, పంచాయితీ వార్డు సభ్యులు తడాల అబ్బు, పెంటపాటి సతీష్, గంధం వెంకట్రావు, గంటా వీరబాబు, రాధాకృష్ణ, ఎస్‌కేఎస్ మాజీ అధ్యక్షులు గోవిందు, నాగరాజు తదితరులకు నానాజీ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

సర్పవరం జంక్షన్, మార్చి 10: కాకినాడ రూరల్ వలసపాకల జనసేన పార్టీ కార్యాలయంలో యండమూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన గ్రామ సర్పంచ్ మారెళ్ల శివతో పాటూ అనుచరులు జనసేన పార్టీలో చేరారు. జనసేన -టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ వారికి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి వద్ద జనసేన ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న జనసేన నాయకులు

పిఠాపురం, మార్చి 10: శిథిలావస్థకు చేరిన బ్రిడ్జికి మరమ్మతులు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పిఠాపురం ఉప్పాడ రైల్వేగేటుకు సమీపంలో ఏలేరు కాలువపై ఉన్న బ్రిడ్జి శిథిలమై, భారీ గోతులు పడి ప్రమాదకరంగా మారిందని, పలువురు వాహనదారులు ఇందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారని జనసేన నేత చెల్లుబోయిన సతీష్ తెలిపారు. తక్షణం బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టడంతో పాటు ఉప్పాడ రైల్వే గేటుపై ఆర్వోబీని నిర్మించాలని నినదించారు.